## గ్రూప్స్, పోలీస్ అభ్యర్థులకు

# ఉచిత ఆన్ లైన్ కోచింగ్

### ఈ నెల 27న నల్గొండలో ప్రారంభించనున్న రైట్ ఛాయిస్ కిరణ్

**ఒక్కో విద్యార్థికి 40వేల విలువ చేసే కోర్సులు ఫ్రీ...**
**50వేల ప్రైజ్ మనీతో.. అభ్యర్థులకు టాలెంట్ టెస్ట్**



**వనం నాగయ్య, కెరటం న్యూస్**

గ్రూప్స్, పోలీస్ ఉద్యోగాలకు సన్నద్ధమౌతున్న పోటీ పరీక్షల అభ్యర్థుల కోసం.. రైట్ ఛాయిస్ అకాడమీ, ఆర్.సి ఎగ్జామ్స్ అధినేత మెండెం కిరణ్ కుమార్ ఈ నెల 27న ఆదివారం రోజు నల్గొండలో ఉచిత ఆన్ లైన్ కోచింగ్ కార్యక్రమాన్ని ప్రారంభిం చనున్నారు. నల్గొండ బస్టాండ్ సెంటర్ దగ్గరలో ఉన్న రత్న పంక్షన్ హాల్ లో.. ఉదయం 9 గంటల నుంచి ఉచిత ఆన్ లైన్ కోచింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించ నున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే నల్గొండ జిల్లాలో పేరు నమోదు చేసుకున్న విద్యార్థులతో పాటు, కొత్త అభ్యర్థులు కూడా నేరుగా వారి 2 పాస్ ఫొటోలు , ఆధార్ కార్డ్, విద్యార్హత ధృవపత్రాల జిరాక్స్ తో సదస్సుకు రావొచ్చని ఆయన సూచించారు. దీంతో పాటే.. అభ్యర్థుల కోసం 50వేల రూపాయల ప్రైజ్ మనీతో.. 60 మార్కుల టాలెంట్ టెస్ట్ ను కూడా నిర్వహించ నున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఇతర వివరాల కోసం 8399099599 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని కోరారు.